వృత్తి వైద్యుడు.. ప్రవృత్తి రక్తదాత..

విశాలాంధ్ర-జామి: ఆయన వృత్తి రీత్యా పశువైద్యాధికారి.. పశువుల పట్ల ఆయనకు ఎంతో ప్రేమ ఉంది. ఆయన వృత్తిని దైవంగా భావిస్తారు. అదే క్రమంలో మనష్యులకు అవసరమైన సమయంలో తన రక్తాన్ని దానం చేస్తూ రక్తదాతగా మరోపేరు సాదించారు. ఆయనే అట్టాడ అప్పల నాయుడు.. జామి పశువైద్యాధికారిగా పనిచేస్తున్నారు. అయితే ఆయనకు చిన్నప్పటినుంచి రక్తం విలువ తెలుసు. రోగులకు అత్యవసర సమయం లో రక్తం కోసం రోగుల బంధువులు పడే అవస్తలు ఆయన అనేకసార్లు ప్రత్యక్షంగా చూసారు. అంతే అప్పటినుంచి అనేకసార్లు రక్తాన్ని రోగులకు అందించారు. ఇప్పటి వరకు 24 సార్లు రక్తదానం చేసి అందరిచేత శభాష్ అని పించుకున్నారు. ఆయన మంచి మనుసును అందరం అభినందిద్దాం..

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ నాగలక్ష్మి స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా నియమావళిని పాటించాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన అనుమతులను తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం కలెక్టరేట్‌లో ఆమె సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి ఓటర్ల జాబితాలో తొలగింపులు, మార్పులు ఉండవని, వాటికోసం వచ్చే ధరఖాస్తులను పరిశీలించడం జరగదని చెప్పారు. జాబితాలో కొత్తగా పేర్లు చేర్చడానికి, ఒక చోట నుంచి మరో చోటకి ఓటు బదిలీకి మాత్రం అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయడానికి అన్నిరకాల చర్యలూ తీసుకున్నామని అన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా సుమారు 15వేల పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలను తొలగించామని, విగ్రహాలకు ముసుగులు వేశామని తెలిపారు. కొత్తగా ఫ్లెక్సీలు, హోర్డింగులు, బ్యానర్లు పెట్టాలన్నా, ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించాలన్నా అనుమతులు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రయివేటు వ్యక్తుల ఇళ్లపై మూడు జెండాలు వరకు పెట్టుకొనే అవకాశం ఉందన్నారు. ఇళ్లలో స్టిక్కర్లు అంటించాలన్నా, పాంప్లెట్లు పంచాలన్నా, ఆయా ఇళ్ల యజమానుల నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ, పంచాయితీల అనుమతి పొందిన హోర్డింగులను రాజకీయ పార్టీల ప్రచారానికి కేటాయించడం జరుగుతుందని చెప్పారు. ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లు, రేడియో, షోషల్ మీడియా, బల్క్ ఎస్ఎంఎస్, డిజిటల్ బోర్డుల్లో ప్రకటనలు ఇవ్వాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఆటోలు, బస్సులు తదితర ప్రజా రవాణా వాహనాల్లో కూడా అనుమతి లేకుండా రాజకీయ పార్టీల స్టిక్కర్లు, బ్యానర్లు పెట్టకూడదని స్పష్టం చేశారు. పేపర్లలో ప్రకటనలు ఇవ్వడానికి ముందస్తు అనుమతి అక్కరలేదని, పెయిడ్ న్యూస్‌ను అభ్యర్ధుల ఖాతాలో ఖర్చుగా రాయడం జరుగుతుందని వివరించారు. మైకులు, ప్రచార వాహనాలు, సభలు, సమావేశాలు, ర్యాలీలు, అభ్యర్ధుల ప్రచారానికి ముందస్తు అనుమతిని వివిధ స్థాయిల్లో తీసుకోవాలని చెప్పారు. సింగిల్ విండో విధానంలో, ఆర్ఓల ద్వారా అన్ని రకాల అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. వీలైనంత వరకు సువిధయాప్ ద్వారా అనుమతులకు దరఖాస్తు చేయాలని కోరారు. ఇప్పటికే జరుగుతున్న అభివృద్ధి పనులు కొనసాగుతాయని, కొత్తగా పనులు మంజూరు చేయడం జరగదని అన్నారు. ఉపాధిహామీ కన్వర్జెన్స్ పనులు జరగవని, కూలీ పనులు మాత్రం కొనసాగిస్తామనీ చెప్పారు. నిబంధనల ప్రకారం వాహనాల ర్యాలీలో ప్రతీ పది వాహనాలకు కొంత ఖాళీ ఉండాలని చెప్పారు. సభలకు భారీ వేదికలు నిర్మించినా, బారికేడ్లు ఏర్పాటు చేసినా అనుమతి తీసుకోవాలని సూచించారు. ఫేక్ వార్తలు, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసినా చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎంసిసి నిబంధనావళిని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖాధికారి డి.రమేష్, నోడల్ అధికారి అరుణశ్రీ, అభ్యర్థుల వ్యయ నిబంధనలను నోడల్ అధికారి అరుణకుమారి వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వెంకట త్రివినాగ్, ఆర్ఓలు, తాశిల్దార్లు, డిటిలు, ఎన్నికల విభాగం సూపరింటిండెంట్ ప్రభాకర్, సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు రొంగలి పోతన్న, శ్రీనివాసరెడ్డి, నర్సింహరావు, రమేష్‌కుమార్, దయానంద్, సోములు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇప్పుడున్న క్వారీలే నరకం చూపిస్తున్నాయి

- నూతన క్వారీకి ఒప్పుకునేదిలేదు
- మేమూ మనుషులమని గుర్తించండి
- ప్రభావిత గ్రామస్తుల మొర

విశాలాంధ్ర-భోగాపురం: ఇప్పటికే చుట్టూ ఉన్న క్వారీల వల్ల తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని భయం భయంగా బ్రతుకుతున్నాం, మేము ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా, మా గోడు అధికారులు పట్టించుకోలేదని క్వారీల ప్రభావిత గ్రామాలు కొంగవానిపాలెం, రామచంద్రపేట, ముక్కాం గ్రామ ప్రజలు ఆవే దన వ్యక్తం చేసారు. విమానాశ్రయ నిర్మాణం కోసం మండలంలో కొంగవానిపాలెం గ్రామ పంచాయతీలో గల సర్వే నెంబర్ 70-1%ఎ%70-2 లో 1.278 హెక్టర్లలో సంవత్సరానికి రోడ్ మెటల్, బిల్డింగ్ స్టోన్ - 224857 టన్నులు తవ్వకం చేపట్టడం కోసం బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి అనిత ఆధ్వర్యంలో ప్రభావిత గ్రామాల ప్రజలతో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఎల్ అండ్ టీ సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ గ్రామస్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి క్వారీ పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభావిత గ్రామాల ప్రజలు మాట్లాడుతూ ఇప్పటికే 3 క్వారీలు మా చుట్టూ ఉన్నాయని అవి పేల్చే బాంబుల పేలుళ్లకు గ్రామాలలో ఉన్న ఇల్లు పగుళ్ల ఏర్పడ్డాయని, వీటి వల్ల వచ్చే కాలుష్యం వల్ల ఇప్పటికే చాలామంది కిడ్నీలు పాడయ్యాయని, కంటి నొప్పి, గుండె సంబంధిత వ్యాధులతో బాదపడుతున్నామని ఆవేదన చెందారు. అలాగే పశుసంపద పూర్తిగా నాశనమైనదని, పంటలు పండటం లేదని ఆరోపించారు. క్వారీ యాజమాన్యాలు అసలు మమల్ని మనుషులుగా చూడటం లేదని, వారి ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. మేము ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోకపోగా మళ్లీ ఇప్పుడు ఇంకొక క్వారీ ఇక్కడ పెడతామనడం మమ్మల్ని మనుషులమని గుర్తించకపోవడమేనని ఆవేదన చెందారు. నూతన ప్రతిపాదిత క్వారీ గ్రామానికి అనుకోని ఉందని ఎట్టి పరిస్థితు లలోను మేము ఇంకొక క్వారీ పెట్టడానికి అంగీకరించబోమని స్పష్టం చేసారు. కాదని ముందుకు వెళితే తీవ్రంగా ప్రతిఘటిస్తామని ఆక్రోశం చెందారు. అనంతరం డి ఆర్ ఓ అనిత మాట్లాడుతూ నూతన క్వారీ ఏర్పాటుకు మీ అందరి అబ్యతరాలు ప్రభుత్వానికి తెలియజేస్తామని తెలుపుతూ ఇపుడున్న క్వారీల వలన మీరు పడుతున్నఇబ్బందులు కలెక్టర్ కు తెలియజేసి క్వారీలపై విచారణ చేపడతామని అన్నారు.

రైతన్నలకు మేలుచేసిన వర్షం

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండలంలో బుధవారం ఉదయం కురిసిన వర్షానికి అపరాలు పండించిన రైతులు సంతోషం వ్యక్తం చేసారు. మూడవ నెల వేసవిలో వర్షం పడటం వల్ల రైతుకు పలురకాల ఖరీఫ్ పంటలు వేసుకునేందుకు అనువుగా ఈ వర్షం రైతుకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. భూమి సాగుచేసుకుని మొక్కజొన్న, గోగులు, నువ్వులు, వేరుశెనగ, బీర, బెండ, చిక్కుడు, కాకర, వంగ, టమాట, మిరప, దొండ లాంటి కూరగాయ పంటలు, అపరాలు పండించేందుకు రైతన్నకు ఈ వర్షం తోడ్పడుతుంది అని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మరుపల్లిలో 24న ఎల్లమ్మ జాతర

విశాలాంధ్ర గజపతినగరం: మండలంలోని మరుపల్లి గ్రామంలో ఎల్లమ్మ జాతర ఈనెల 24న జరగనుందని, 24న తొలేళ్ల ఉత్సవం, 25న సినిమానోత్సవం , 26న కనుమ పండుగ నిర్వహిస్తామని సర్పంచ్ లెంక రామలక్ష్మి విశాలాంధ్ర కు తెలిపారు. భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఈ జాతరలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జాతీయ సీనియర్ కబడ్డీ పోటీలకు గరివిడి కి చెందిన శశికుమార్ ఏపీజట్టుకు ప్రాతినిధ్యం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :ఈనెల 21 నుండి 25 వరకు మహారాష్ట్రలో జరగబోయే జాతీయ సీనియర్ కబడ్డీ పోటీలకు గరివిడి మండలం కు చెందిన శశికుమార్, ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఈ క్రీడాకారుడు ఎంపిక పట్ల జిల్లా కబాడీ సంఘ అధ్యక్ష ,కార్యదర్శులు రంగారావు దోర ,కె.వి ప్రభావతి మరియు ఆర్గనైజింగ్ కార్యదర్శి నడిపేన లక్ష్మణరావు లు హర్షం వ్యక్తం చేశారు.

వైసీపీ ని వీడి టిడిపి లోకి 80 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-దత్తిరాజేరు : మండల పరిధిలో గల మరడాం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కర్రి అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ కర్రి పైడమ్మ తో పాటు సుమారు 80 కుటుంబాలు టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం వైసీపీ పార్టీని వీడి టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అందరూ కలిసికట్టుగా పనిచేయాలి : ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి

విశాలాంధ్ర-గజపతినగరం: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అందరం కలిసి పని చేయడానికి కదలిరావాలని టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు బుధవారం గజపతినగరంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు నేడు జరగనున్న టిడిపి మండల సర్వసభ్య సమావేశం విజయవంతం చేయాలని కోరారు ఎలాంటి వర్గ విభేదాలు లేకుండా తన విజయానికి అందరూ కలిసికట్టుగా సహకరించాలని కోరారు ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మి నాయుడు వివి ప్రదీప్ కుమార్, క్లస్టర్ ఇన్చార్జిలు బూత్ ఇన్చార్జిలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

ఇంటింటికి ప్రచార కార్యక్రమం ప్రారంభించిన ఉమ్మడి అభ్యర్థి బేబినాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా సైకిల్ గుర్తుపై పోటీ చేస్తున్న ఎమ్మెల్యే గా బేబీనాయన, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడులను గెలిపించడానికి ఓటర్లు అండగా ఉండాలని ప్రచారంలో పిలుపునిచ్చారు. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల శంఖారావం పూరిస్తూ పట్టణంలో గల 8వ వార్డులో ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో తెలుగుదేశం-బిజెపి-జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన, మాజీ ఎమ్మెల్యేతెంటు లక్షుంనాయుడు, జనసేన పార్టీ ప్రచార కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, జనసేన పార్టీ నాయకులు పెద్దింటి మనోజ్, బొబ్బిలి పట్టణ అధ్యక్షుడు రాంబార్కి. శరత్ బాబు, రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి అల్లాడ.భాస్కరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ పువ్వల శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

న్యాయవాద సంఘ ఎన్నికల్లో నాలుగు పదవులు ఏకగ్రీవం

ఒక్క అధ్యక్ష పదవికే నెలకొన్న పోటీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట (బార్ అసోసియేషన్) న్యాయవాద సంఘ ఎన్నికల్లో కార్యదర్శి, ఉపాధ్యక్షుడు, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి పదవులు ఏకగ్రీవ మయినట్టు ఎన్నికల అధికారి మామిడి చంద్రశేఖర్, సహాయ ఎన్నికల అధికారి బొబ్బిలి రామకృష్ణ తెలిపారు. బార్ అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం 5.15గంటలకు ఎన్నికల అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి మందా కామేశ్వరరావు, జి.సూరిదేముడు వేసిన నామినేషన్లను సోమవారం సాయంత్రం 5గంటల సమయం ముగిసే సమయానికి ఉపసంహరించుకోక పోవడంతో అధ్యక్ష పదవికి పోటీ అనివార్య మయిందని తెలియజేసారు. కాగా న్యాయవాద సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యదర్శి బి.సత్యన్నారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.అప్పారావు, సంయుక్త కార్యదర్శి ఎల్.అప్పారావు, కోశాధికారి బి.త్రిమూర్తులను సీనియర్, జూనియర్ న్యాయవాదులు అభినందించారు. న్యాయవాద సంఘ ప్రతిష్టను ఇనుమడింపజేసేలా పని చేయాలని మాజీ అధ్యక్షులు అల్లు సత్యాజీ, మాజీ కార్యదర్శి డబ్ల్యు.ఎన్. శర్మ తదితరులు సూచించారు.

అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కాలేజీలో బి.టెక్ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర-గరివిడి: స్థానిక గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీ లో బుధవారం హైదరాబాద్ కు చెందిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ "దాట్సోల్ ఐటీ పీవీట్. లిమిటెడ్ లో ఉద్యోగ నియమకాలను భర్తీ చేయడానికి వి టాలెంట్ సంస్థ ప్రతినిధులు ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. జాషువా జయప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రాంగణ ఎంపికలకు బి.టెక్ అన్ని విభాగాలకు చెందిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలకు మన కాలేజీ నుండి 177మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఈ ఎంపికలు దాట్సోల్ ఐటీ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్.ఆర్ టీమ్, సాంకేతిక నిపుణులు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆప్టిట్యూడ్ టెస్ట్,జూమ్ మరియు మౌఖిక పరీక్షలు నిర్వహించి 57 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్టు చెప్పారు. ఈ ప్రాంగణ ఎంపికలలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్, వైస్.ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, ఏఓ జి.అనిల్ కుమార్, కాలేజీ ప్లేసిమెంట్ అధికారి ఎన్.చంద్రశేఖర్ పర్యవేక్షించారు.

సెప్టెన్ క్లీన్ వాహనాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణ పారిశుద్యం మెరుగుకు ప్రజలు సహకరించాలని పశువులను మున్సిపల్ స్థలాల్లో కట్ట రాదని, రోడ్లపైన విచ్చలవిడిగా విడిచిపెట్టొద్దని, అలా చేస్తే పశువులు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి హెచ్చరించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి స్థాయి పరిశీలనలో భాగంగా పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు, వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో మేదర బంద, యాత వీధి, బొప్పడాపు వీధి, బంగారమ్మ కాలనీ మరియు గొల్లవీది ఏరియాలలో పర్యటించారు. మేదరబంద వద్ద మేజర్ డ్రైన్ లో పేరుకుపోయిన శిల్టును పురపాలక సంఘ వాహనంతో తొలగించుటను పరిశీలించారు. బొప్పడాపు వీధిలో నిరుపయోగంగా ఉండి మట్టి పేరుకుని పోయి ఉన్న నూతన పరిశీలించి ఎటువంటి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండేలా మూసివేయిం చాలని తెలియజేశారు. బంగారమ్మ కాలనీలో పశువులను పబ్లిక్ స్థలంలో కడుతున్న వారిని గుర్తించి ప్రజారోగ్యానికి ఇబ్బంది కలుగుకుండా ఉండే వేరొక స్థలంలో కట్టుకో వాలని ఆదేశించారు. గొల్ల వీధి సందులలో ఉన్న చిన్న చిన్న కాలువలను శుభ్రపరచాలని ఆదేశించారు. తదుపరి క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ఇటీవల బొబ్బిలి పురపాలక సంఘానికి మంజూరు కాబడిన సెప్టిక్ క్లీన్ వాహనాన్ని ప్రారంభించారు.

ఉచితంగా డీఎస్సీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర- మెరకముడిదాం: మండలంలో ఇటీవల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉచిత డీఎస్సీ శిక్షణా శిబిరాన్ని గర్భాం శ్రీ రవితేజ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహిస్తున్నారు. బుధవారం ఇందులో భాగంగా ఉచిత శిక్షణకు హాజరైన అభ్యర్థులకు మండల విద్యాశాఖ అధికారి ఎం చంద్రశేఖర్ చేతులమీదుగా ఒక్కొక్కరికి సుమారు రూ.3వేలు విలువ గల డీఎస్సీ మెటీరి యల్ అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ డీఎస్సీ పోటీ పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులు ఈ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకొని ఉపాధ్యాయ ఉద్యోగం సాధించాల్సిందిగా ఆకాంక్షించారు. అదేవిధంగా కార్యక్రమ నిర్వాహక ఉపాధ్యాయులైన మరడాన సత్య రావు, టివిఎల్ఎన్ నరసింహం, పల్లేడ రమేష్, విజినిగిరి శంకరరావు మరియు మాదుగుల రమణలను అభినందించారు.

చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత టిడిపిదే

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత తెలుగు దేశం పార్టీ ప్రభుత్వానిదేనని తెలుగు మహిళా కమిటీ సభ్యులు సువ్వారి అనురాధ బేగం, పత్తిగిల్లి సూర్యకుమారి అన్నారు. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, నియోజకవర్గ ఇంచార్జ్, తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సూచనల మేర తెలుగు మహిళా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం 8, 28, 29వ డివిజన్ లలో "డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశవం" నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు మహిళా కమిటీ సభ్యులు సువ్వారి అనురాధ బేగం, పత్తిగిల్లి సూర్యకుమారి మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన తరువాతే మహిళలకు గుర్తింపు వచ్చిందని, మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించారని, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం, తరువాత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మొట్టమొదటిసారిగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతో కృషి చేసారని, గ్యాస్ కనెక్షన్లు వంటివి ఇచ్చారని తెలిపారు. ఇటీవల అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళా సాధికారత దిశగా తెలుగుదేశం జనసేన పార్టీ లు ఉమ్మడిగా ప్రకటించిన "కలలకు రెక్కలు" అనే సరికొత్త పథకం గురించి చెబుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మహిళలకు వృత్తిపరమైన విద్యకు మార్గాలను అందించడంతో పాటు వారికి మరింత ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం అని వివరించారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు వంటివి విపరీతంగా పెరిగాయని, మహిళలకు రక్షణ కల్పించడం లో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు. అందుచేత మహిళలకు రక్షణ కల్పించి వారిని అన్ని రంగాలలో ముందుకు నడిపించే విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసేందుకు విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజుకి మీరంతా మద్దతు తెలుపుతూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా కమిటీ సభ్యులు కంది శమంతకమణి, పద్మలత, రౌతు పద్మ, చింతల వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

పాల్గొన్న ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి
ఉత్సాహభరితంగా సాగిన ఎడ్ల పరుగు పందాలు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని వావిలపాడు శివారు కడకొండ గిరిజన గ్రామంలో గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. వావిలపాడు గ్రామానికి చెందిన గోగాడా జగన్నాథం నాయుడు(చిన్నబ్బి నాయుడు) ఆర్థిక సహాయంతో నిర్మించిన నూతన ఆలయంలో కడకొండ గ్రామ పెద్దల అమ్మవారి విగ్రహ ప్రతిష్టను మంత్రోచ్చానాల నడుమ భక్తిశ్రద్ధలతో విగ్రహన్ని ప్రతిష్ఠించారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో శృంగవరపుకోట టీడీపీ ఇన్చార్జ్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాదులు ముఖ్య అతిదులుగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ముత్యాలమ్మ తల్లికి పూజలు నిర్వహించి,అందరు కలిసి కట్టుగా ముత్యాలమ్మ తల్లికి గుడి కట్టినందుకు గ్రామ పెద్దలను, ప్రజలను అభినందించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.అలాగే మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఏర్పాటుచేసిన ఎడ్ల పరుగు పోటీల్లోఅది జతల ఎడ్లబండ్లు పాల్గొనగావిజేతగా నిలిచిన ఎడ్లబండ్ల యజమానులకు నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో వేపాడ మండల మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి,మండల పార్టీ ఉపాధ్యక్షులు పోతలవెంకటరమణ,విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు లెంక శ్రీను,వావిలపాడు మాజీ ఉప సర్పంచ్ గుంటపల్లి దేముడు నాయుడు,గొర్రిపోటు రాము, కొప్పల అప్పారావు,భోజంకి మహేష్,ఖాసాపేట సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు,కొట్టాన అప్పల నాయుడు, గోకాడ అచ్చం నాయుడు, నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి మోహన్ రాజ్, ఉపాధ్యక్షులు గొర్రెపోటు రోహిణికుమార్, గుంటపల్లి గోవింద, బొద్దు టిక్కునాయుడు, గండి గోవిందనాయుడు, వేచలపు ముత్యాలనాయుడు, ఉగ్గిన ఈశ్వరరావు, చీపురు దేముడు, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పెద్దలు, కడకొండ గ్రామ ప్రజలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎం కొత్తవలసలో కార్యకర్తలతో సమావేశం

విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని ఎం కొత్తవలస గ్రామంలో వైసీపీ నాయకులు కార్యకర్తలతో మండల పార్టీ అధ్య క్షులు బూడి వెంకటరావు, జడ్పి టిసి గార తౌడులు బుధవారం సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి కొనసా గాలంటే మరలా వైసిపి ప్రభుత్వానికి ఓటు వేయాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా వరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ, వైసిపి నాయకులు బెల్లాన త్రినాధరావు, మండల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రొంగలి జగన్నాధం



రొంగలి జగన్నాధంకు పుష్పగుచ్ఛం అందిస్తున్న కాంట్రాక్టర్లు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎస్.కోట మండలం, వీరనారాయణం గ్రామానికి చెందిన రొంగలి జగన్నాధం నియమితుల య్యారు. రొంగలి జగన్నాధంను విశాఖపట్నంలోని నివాసంలో పలువురు నాయకులు, అభిమానులు కలిసి బుధవారం అభినందనలు తెలియజేశారు. మా నాయకుడు మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. విశాఖలో వెలమ నాయకుడిగా రొంగలి మంచి గుర్తింపు పొందారు. వారు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి 10 సంవత్సరాలుగా నిబద్ధతతో చేసిన సేవలకు గుర్తింపుగా రొంగలికి అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా స్థానం కల్పించాలని, తద్వారా వారి సేవలు మరింత విశృతం కావాలని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్లు, అనకాపల్లి కాంట్రాక్టర్లు తమ పూర్తి మద్దతు తెలియజేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్స్ అధ్యక్షులు గొంప చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి రంది సాధూరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ అల్లు గోవింద్ రావు, సలహాదారులు ఎస్.రవీంద్ర నాథ్, వైఈవి ప్రసాద్, ఉపాధ్యక్షులు బి. రాము నాయుడు, ఆర్.అప్పలనాయుడు, రాజాన రాంబాబు, కాంట్రాక్టర్లు పలువురు వెలమ నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజల సహకరించాలి : పట్టణ సిఐ నాగేశ్వరరావు

విశాలాంధ్ర-బొబ్బిలి : రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కొనేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించుటకుగాను జిల్లా ఎస్పీ ఎం.దీపిక పాటిల్ ఆదేశాలతో బుధవారం పట్టణ పరిధిలో పట్టణ సీఐ ఎం నాగేశ్వరరావు, ఎస్ఐ జి లావరాజు లు ఆధ్వర్యంలో, కేంద్ర పోలీసు బలగాలు, సివిల్ పోలీసులు సయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత యుతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, అసాంఘిక శక్తులకు సహకరించ వద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

మంచి పాలన అందించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ గెలిపించండి...

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : అర్హతే ప్రామాణికంగా ప్రజలకు సంక్షేమ పథకాలు, మంచి పాలన అందించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎస్.కోట మండలంలోని ఆలుగుబిల్లి సచివాలయం పరిధిలో ఆలుగుబిల్లి, చామలాపల్లి గ్రామాలను బుధవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలు జగనన్న అందించిన సంక్షేమాలు ప్రతి ఇంటికి చేరాయని, అవినీతి రహిత పాలన ఒక జగనన్న పాలలోనే సాధ్యం అయ్యిందన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత సంక్షేమ పథకాలు అమలు ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. దేశంలో ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఎన్నికలు రావడంతో మళ్లీ కల్లబొల్లి మాటలు చెబుతూ టిడిపి, జనసేన, బీజేపీ నేతలు వస్తారని.. వారికి మీరంతా దీటుగా సమాధానం చెప్పాలన్నారు. ఈ ఐదు సంవత్సరాలు మంచి జరిగిందనిపిస్తేనే ఓటు వేయండి అనే దమ్ము ధైర్యం ఉన్న నాయకుడు ఒక్క జగన్మోహన్ రెడ్డేనని స్పష్టం చేశారు. కాబట్టి అహర్నిశలు పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కాబట్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎస్.కోట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను, ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీ లక్ష్మిని ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం ఫోక్, కల్చరల్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, మండల పార్టీ అద్యక్షులు మోపాడ కుమార్, పోతనపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, జేసీఎస్ మండల ఇంచార్జి వాకాడ సతీష్, వసి బంగారునాయుడు, తలారి అనంత్, గోపాలపల్లి గణేష్, మోపాడ ఈశ్వర అప్పలనాయుడు, మోపాడ కోటి, సీతంపేట అప్పలసత్తి, స్థానిక నాయకులు మోడీ కాశీ, బీలా వెంకటరావు, మరియు సర్పంచ్లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, ముఖ్యనాయకులు, సోషల్ మీడియా కన్వీనర్లు పాల్గొన్నారు.

పౌష్టికాహార వారోత్సవాలకు విశేష స్పందన

విశాలాంధ్ర-బొబ్బిలి : స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ జాగాన విజయలక్ష్మి ఆధ్వర్యంలో పట్టణ మరియు మండల పరిధిలో పలు అంగనవాడి కేంద్రాల్లో పౌష్టికాహార వారోత్సవాలు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు బాలింతలకు గర్భిణీలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ఆయా కేంద్రాల సిబ్బంది అందించాలని పౌష్టికాహారం పైన అవగాహన కల్పించాలని పలు గ్రామాల్లో అవగాహన ర్యాలీలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే బుధవారం మండల పరిధి సీతయ్య పేట. రాజుపేట అంగన్వాడీ సెంటర్స్ విజిట్. రాజుపేట అంగన్వాడీ సెంటర్ లో పోషణ పక్వాడ ప్రోగ్రామ్ కు అటెండ్ అయితిని సెక్టార్ సూపర్ వైజర్ ప్రభావతి. అంగన్వాడీ టీచర్ విజయ. తదితరులు పాల్గొన్నారు.

తలుపులు తెరవని హౌసింగ్ కార్యాలయం

విశాలాంధ్ర-తెర్లాం: మండల కేంద్రంలో హౌసింగ్ కార్యాలయంను ఎప్పుడు చూసిన తలుపులు మూసే ఉంటుందని లబ్ధిదారులు ఈ కార్యాలయం చుట్టూ తిరిగి వెళ్లిపోతున్నామని ఆరోపిస్తున్నారు. కనీసం సర్పంచ్లకు కూడా ఈ అధికారులు అందుబాటులో ఉండడంలేదని వారు వాపోతున్నారు. వాళ్లకు నచ్చినప్పుడే తెరుస్తున్నారు, నచ్చకపోతే లేదని, ఎందుకు ఈ కార్యాలయం తెరవడం లేదని ఏఈ ను ప్రజలు అడిగితే మాకు పనులు ఉండవా ఎదో మీటింగ్ కు వెళ్తామని సాకులు చెప్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులైనా ఈ సమస్యను పరిష్కరించాలని హౌసింగ్ లబ్ధిదారులు కోరుతున్నారు.

శాంతిభద్రతల పరిరక్షణ కే ఫ్లాగ్ మార్చ్

విశాలాంధ్ర-తెర్లాం: శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు ఎస్.ఐ ఆర్. రమేష్ పేర్కొన్నారు.ఎన్నికల సందర్భంగా మంగళవారం తెర్లాం మండలం రాజయ్యపేట గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. యువత వాట్సప్ లో రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాదన్నరు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

శ్రీ అభయాంజనేయ స్వామి వార్షికోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణ కేంద్రంలో శ్రీ అభయాంజనేయ స్వామి18వ వార్షికోత్సవంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, ఎస్.కోట మండల వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి తదితరులు అభయాంజనేయ స్వామికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు, ఎస్.కోట ఎంపీపీ సోమేశ్వరరావు, ఎస్.కోట సర్పంచ్ సంతోష్ కుమారి, పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లేశ్వరరావు, ఎంపీటీసీ గోవింద, మాజీ సర్పంచ్ వసి వెంకటరావు, గంగరాజు, ఆటో నాయుడు, ఎంపీటీసీ సునీత, గౌరి నాయుడు, సతీష్, వాకాడ రమణ, ఉపాధ్యక్షులు పొట్నూరు సాయిరాం, ఐటీడీపీ రాష్ట్ర సెక్రెటరీ చక్క కిరణ్, తెలుగు యువత అధ్యక్షులు వాకాడ బాలు, క్లస్టర్ ఇంచార్జ్ కాపుగంటి వాసు, ఐటీడీపీ అనకాపల్లి చెల్లయ్య, మాజీ ఎంపీటీసి గనివాడ లక్ష్మి, బోనంగి జ్యోతి, ఐటీడీపీ మండల అధ్యక్షులు గనివాడ బంగారు నాయుడు, వార్డ్ మెంబర్ పెదగాడ రాజు, హైటెక్ సురేష్, సతీష్, అనిల్, పండు, టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి మోహన్ రాజ్, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'బాబు చెంతకి...బ్రహ్మణాస్త్రం' ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: విజయనగరం పట్టణం 5వ డివిజన్ బాబామెట్ట ఏడు కోవెల కేంద్రీయ విద్యాలయం ప్రాంతంలో బుధవారం తెలుగుదేశం బ్రాహ్మణ కమిటీ నాయకులు "బాబు చెంతకి... బ్రహ్మణాస్త్రం" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి బ్రాహ్మణులపై దాడులు, హిందూ దేవాలయాలపై దాడులు, బ్రాహ్మణ కార్పొరేషన్ నిర్వీర్యం చేయటం ఇలా అన్ని విధాలుగా బ్రాహ్మణ జాతికి తీవ్రమైన అన్యాయం చేసిన వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దింపాలని, బ్రాహ్మణులకు న్యాయం జరగాలంటే నారా చంద్రబాబు నాయుడు మరలా ముఖ్యమంత్రి కావాలని, అందుచేత సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెదేపా-జనసేన-బీజేపీ విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజుని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ కమిటీ నాయకులు పేరి రామయ్య పంతులు, సాయి నాగ బుచ్చిరాజు, ఇనుగంటి రాకేష్ శర్మ, మరల రవికుమార్, సంబర సన్యాసిరావు, ద్వారకా శ్రీనివాస్, నందగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదులకు సి విజిల్ యాప్ కంట్రోల్ రూమ్ లో టోల్ ఫ్రీ నెంబర్లు

కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: ఎన్నికలకు సంబంధించి మోడల్ కోడ్ ఉల్లంఘన పై ఫిర్యాదుల కోసం పబ్లిక్ యాప్ సి విజిల్ ద్వారా స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. అదే విధంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో రెండు ల్యాండ్ లైన్ నెంబర్లను ఏర్పాటు చేసి సిబ్బందిని 24/7 ఫోన్ వద్ద అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో కలెక్టర్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సి విజిల్ యాప్ లో మోడల్ కోడ్ ఉల్లంఘన పై ఫిర్యాదులను పంపవచ్చని తెలిపారు. పార్టీలకు చెందిన వారు మద్యం, నగదు, బహుమతులు వంటివి పంపిణీ చేసినా లైవ్ ఫోటో లు, వీడియో ల ద్వారా ఈ యాప్ నందు పంపాలని తెలిపారు. ఈ యాప్ లో పెట్టిన ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. దీనితో పాటు 1950 కాల్ సెంటర్ నెంబర్ కు కూడా ఫిర్యాదులను చేయవచ్చని అన్నారు. కంట్రోల్ రూమ్ లో రెండు ల్యాండ్ లైన్ నంబర్ లను ఏర్పాటు చేసామని, 08922-797120, 09822-797124 నెంబర్లకు కోడ్ ఉల్లంఘన పై ఫిర్యాదులను, ఎన్నికల సమాచారం కోసం ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. ప్రింట్ మీడియా లో వచ్చే పొలిటికల్ వార్తలను ప్రెస్ కౌన్సిల్ నిబంధనలకు లోబడి ఉండాలని స్పష్టం చేసారు. ఎలక్ట్రానిక్ మీడియా లో , సోషల్ మీడియా లో పొలిటికల్ ప్రకటనల కోసం వచ్చే వీడియో లకు, ఆడియోలకుఎం సి ఎం సి ప్రీ సర్టిఫికేషన్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అందుకోసం 48 గంటల ముందే ఎంసిఎం సి కమిటీ కి దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పక్షపాత రహితంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకున్నామని, మీడియా , ప్రజలు సహకరించాలని కోరారు. మీడియా సమావేశం లో సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డి. ఐ.పి.ఆర్.ఓ డి. రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాను

టిడిపి-జనసేన-బిజిపి ఉమ్మడి అభ్యర్థి శ్రీనివాస్

విశాలాంధ్ర-దత్తిరాజేరు : మండలంలో గల తాడేందొరవలస మరడాం గ్రామంలో టిడిపి జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ ప్రచారంలో భాగంగా బుధవారం సాయంత్రం సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని అందరూ కష్టపడి సమన్వయంతో పనిచేసి మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటువేసి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు పడాల అరుణ, మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, మిత్తిరెడ్డి ఈశ్వరరావు,మజ్జి మహేష్, గేదెల మంగమ్మ, గంటా వెంకటలక్ష్మి, మునకాల జగన్, మామిడి దుర్గాప్రసాద్, టిడిపి జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కుమరాం శివాలయం వార్షికోత్సవం

విశాలాంధ్ర-జామి: మండలంలోని కుమరాం లోని అట్టాడ వెళ్ళే రహదారిలో ఉన్న శివాలయం వార్షికోత్సవాన్ని స్థానికులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక ఎంపిటిసి కంది పద్మావతితోపాటు స్థానిక వైసీపీ నేతలు కంది నరసింగరావు, సీతారాం తదితరులు స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ప్రతీ ఏడాది మాదిరిగా భారీ ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో వేలాదిగా భక్తులు తరలి వచ్చి ప్రసాదాన్ని స్వీకరించారు.

టికెట్ల వల్ల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి కి రూ.9,45, 248 ఆదాయం

విశాలాంధ్ర చీపురుపల్లి : విజయనగరం జిల్లా,చీపురుపల్లి మండలం గ్రామం నందు వేంచేసియున్న శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నందు 26 వ వార్షిక జాతర మహోత్సవములు సందర్భంగా టికెట్టుల వల్ల 945248 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈవో శ్రీనివాస్ తెలిపారు. దేవాదాయ శాఖ సూపరింటెండెంట్ ఎన్ విజయ్ కుమార్. సీఎఫ్ఓ టి.అన్నపూర్ణ, సహాయ కమిషనర్, పి.వి.లక్ష్మి, తనిఖీదారు వారు సమక్షమున అమ్మవారి హుండీలను తెరచి లెక్కించగా తే 11.03.2024 ది నుండి తే 20.03.2024 ది వరకు రూ.1285101.00 లు ఆదాయం వచ్చినట్లు ఈవో శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు. ఈవో జి శ్రీనివాస్ ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి సూర్యప్రకాష్ గ్రామ పెద్దలు పాల్గొని యున్నారు.

ముఖ్యమంత్రి ఫొటోలు తొలిగించాలి

విశాలాంధ్ర-బాడంగి : పాస్ పుస్తకాలు, ఇల్లు పట్టాల మీద వున్న ముఖ్యమంత్రి ఫోటో తొలిగించాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ పాలవలస గౌరి ఒక ప్రకటన బుధవారం డిమాండ్ చేశారు. వాటి వలన ఓటర్లు రాజకీయ పార్టీలకు ప్రభావితం అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.అదేవిధముగా పెన్షన్ పుస్తకాలూ, సర్వే రాళ్ళు పై కూడా ముఖ్యమంత్రి ఫోటోలు ఉన్నాయని వాటిని కూడా తొలిగించి వలసిన అవసరం ఉందన్నారు.ఎలక్షన్ కమీషనర్ తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

రామాలయ నిర్మాణానికి విలువైన సామాగ్రి అందజేత

జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అభ్యర్థి లోకం మాధవి

విశాలాంధ్ర-నెల్లిమర్ల రూరల్: నెల్లిమర్ల మండలంలోని అల్తిపాలెం గ్రామంలో రామాలయ నిర్మాణానికి సుమారు ఐదు లక్షల విలువైన సామాగ్రిని అందజేసిన జనసేన టిడిపి బీజేపీ ఉమ్మడి అభ్యర్థి లోకం మాధవి బుధవారం శ్రీరాముల వారి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా దేవాలయానికి విచ్చేసిన ఆయన సందర్భంగా మాట్లాడుతూ శ్రీరాముల వారి ఆశీస్సులు అందరిపై ఉండాలన్నారు. అల్తిపాలెం గ్రామానికి ఏ సమస్య వచ్చినా మీ ఇంటి ఆడబిడ్డల మీ వెంటే ఉండి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అనంతరం స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఆమెను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల మండలం జనసేన నాయకులు, జనసైనికులు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రశాంతంగా జరిగెందుకు అందరూ సహకరించాలి

విశాలాంధ్ర-బాడంగి : ఎన్నికల ప్రశాంతంగా జరిగెందుకు అందరూ సహకరించాలని ఎస్.ఐ జయంతి కోరారు.మండలం కోటిపల్లి,ముగడ గ్రామంలో బుధవారం ఆమె ఆధ్వర్యంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలంతా సహకరించాలని కోరారు.ఎన్నికల సమయం లో అల్లర్లకు తావ్వికూండి ముందు గ తగు చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది పోలీసులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన డ్రైవర్లు, కండక్టర్లకు ప్రోత్సాహక బహుమతులు..

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మహాశివరాత్రికి శృంగవరపుకోట ఆర్టీసీ డిపో నుంచి ఎస్.కోటలోని పుణ్యగిరి ఉమా కోటిలింగేశ్వర ఆలయం, ధర్మవరం సన్యాసయ్యపాలెంలో వెలసిన సన్యాసయ్య ఆలయానికి స్వామి దర్శనార్థం వచ్చే భక్తుల కొరకు ప్రత్యేక బస్సులను మహా శివరాత్రి రెండు రోజుల పాటు నడిపామని, ఆ రెండు రోజుల్లో ప్రతిభ చూపిన డ్రైవర్లు, కండక్టర్లకు ప్రోత్సాహక బహుమతులు అందజేసినట్లు డిపో మేనేజర్ కె.రమేష్ తెలిపారు. స్థానిక ఆర్టీసీ డిపో పరిధిలో బుధవారం ఈ ప్రత్యేక బస్సులలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి రెండు స్థానాలలో నిలిచిన నలుగురు ఉద్యోగులకు ఎస్.కోట డిపో ఆర్టీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి కె.కోటేశ్వరరావు సౌజన్యంతో ప్రోత్సాహక బహుమతులు డిపో మేనేజర్ కె.రమేష్ చేతుల మీదుగా బుధవారం అందచేశారు. ఇందులో మొదటి స్థానంలో కండక్టర్ పి. శ్రీనివాసరావు, డ్రైవర్ ఆతవ శ్రీనివాసరావు, రెండవ స్థానంలో కండక్టర్ రాజేశ్వరి, డ్రైవర్ వి . గోపాలరావు నిలిచారు. డిపో మేనేజర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ట్రాఫిక్ సూపరిం టెం డెంట్ వెంకటరావు, సెక్యూరిటీ హెడ్ కాన్స్టేబుల్ సత్యనారాయణ, బహుమతి దాత కె. కోటేశ్వరరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రమేష్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి డిపో అభివృద్ధికి దోహద పడ వలసిందిగా కోరారు.

మహిళను మోసగించిన కేసులో వ్యక్తికి 11 సంవత్సరాల జైలు శిక్ష

విశాలాంధ్ర-రామభద్రపురం: మండలంలోని రొంపిల్లి గ్రామానికి చెందిన ముదులి కృష్ణకు 11 సంవత్సరాలు జైలు శిక్ష విజయనగరం మహిళా న్యాయమూర్తి పద్మావతి బుధవారం తీర్పు నీ వెలువరించారని స్థానిక ఎస్సై జ్ఞాన ప్రసాద్ తెలిపారు. కృష్ణ పై 2017లో వివిధ సెక్షన్ల కింద రామభద్రపురం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది అదే గ్రామానికి చెందిన ఒక మహిళను పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసి వదిలేయడంతో ఆమె తండ్రి కింతల సోములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పట్లో కేసు నమోదు అయింది. 8 సంవత్సరాల విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో జైలు శిక్ష పడిందని అన్నారు. అలాగే 5000 రూపాయలు జరిమని కూడా న్యాయమూర్తి విధించారని అన్నారు.

సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలంటే వైసీపీ గెలుపు అనివార్యం : కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలన్నా, నగరాభివృద్ధి కొనసాగాలన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు అనివార్యమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. బుధవారం కమ్మ వీధిలోని పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తనను శాసనసభ్యునిగా గెలిపించినట్లయితే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందాలంటే ఆయనను బలపరచాల్సిన అవసరం అందరి పైన ఉందన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయా యాదవ్, గుజ్జల నారాయణరావు, అల్లు చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

మానవ మనగడకు పరిశోధనలు కీలకం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: మానవ మనుగడకు పరిశోధనలు అత్యంత కీలకమని ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ జెనెటిక్ ఇంజనీరింగ్ అండ్ బయోటెక్నాలజీ డైరెక్టర్ రమేష్ వి.శొంటి వెల్లడించారు. ఆహార ధాన్యాల దిగుబడులు అధికంగా ఉండాలంటే పంటకు చీడ, పీడల బెడద ఉండరాదన్నారు. వీటిపై విస్తృత పరిశోధనలు జరిపి దిగుబడులు పెరిగేలా చూడాలన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, సెంచూరియన్ విశ్వ విద్యాలయంలోని స్మార్ట్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కలసి సంయుక్తంగా నిర్వహించిన , మిపామ్-2024 (ఇంటరాక్టివ్ మీట్ ఆన్ మోలిక్యులర్ ఇంట్రికసీస్ ఆఫ్ ప్లాంట్) బుధవారం నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వృక్ష శాస్త్రవేత్తలు, పరిశోధకులు కలసి పరస్పర శాస్త్రీయ చర్చలు జరపడం వల్ల ఎక్కువ ప్రయోజనాలు కలుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశానికి ముఖ్యమైన ప్రాంతీయ సమస్యలను చేపట్టేందుకు యువ శాస్త్రవేత్తలను ప్రోత్సహించాలన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టి.వి.కట్టిమణి వీడియో సమావేశంలో మాట్లాడుతూ ఈ రంగంలో పనిచేస్తొన్న శాస్త్రవేత్తలు విభిన్న సవాళ్లను ఎదుర్కొవాల్సి ఉంటుందన్నారు. సెంచూరియన్ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి మాట్లాడుతూ పరస్పర సహకారంతో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల మంచి ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుష్పలత, డాక్టర్ అనిరుద్ధ్ కుమార్, డాక్టర్ సురేంద్ర కుమార్ రాయ్ తదితరులు ప్రసంగించారు. సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మోలిక్యులర్ బయోలజీ, తేజ్ పూర్ విశ్వవిద్యాలయం, ఐసిజిఇబి, డిల్లీ విశ్వవిద్యాలయం, ఐఐటి గౌహతి , ఆర్సిబీ ఫరీదాబాద్ తదితర ప్రాంతాల నుంచి పలువురు పరిశోధకులు, గిరిజన విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ శరత్ చంద్ర, ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా, ప్రొఫెసర్ పి.శ్రీదేవి, డాక్టర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిరంతర ప్రజాసేవ, నిబద్ధత గల అభివృద్ధే విజయానికి సోపానాలు

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నిరంతర ప్రజాసేవ, నిబద్ధత గల అభివృద్ధే తమ విజయానికి సోపానాలుగా నిలవగలవని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. బుధవారం స్థానిక పూల్ బాగ్ లోని శ్రీరస్తు కళ్యాణ మండపంలో పార్టీ విస్తృతస్థాయి జోనల్ సమావేశం జరిగింది. జోనలించార్జ్ ఎస్ వి వి రాజేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కోలగట్ల మాట్లాడుతూ నగరంలో ఎన్నడూ లేని అభివృద్ధి ఈ నాలుగు సంవత్సరాల 10 నెలల కాలంలో జరిగిందని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారని అన్నారు. ఎక్కడ రూపాయి లంచం లేకుండా అవినీతి రహితంగా ప్రభుత్వ పాలన జరగడం దేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక్కటేనని అన్నారు.కరోనా సమయంలో ప్రజలకు అండగా నిలిచింది వైసీపీ శ్రేణులే నని గుర్తు చేశారు. తనపై లేనిపోని ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ధి కోసం ప్రాకులాడుతున్న కొంతమంది దీనస్థితిని చూసి జాలి పడుతున్నానన్నారు. అటువంటి వారి కోసం మాట్లాడాల్సిన అవసరం కూడా లేదన్నారు. నగరంలో తాను శాసనసభ్యునిగా గెలిచిన నాటికి తాగునీటికి ప్రజలు అనేక అవస్తలు పడే వారన్నారు. దీంతో 11 వాటర్ ట్యాంకులను నిర్మించి 585 ఇంటర్ కనెక్షన్లను ఏర్పాటు చేసి తాగునీటి సమస్యకు పరిష్కారం చూపామని అన్నారు. రహదారులను అభివృద్ధి చేసి సౌకర్యవంతమైన రోడ్లను ఏర్పాటు చేశామన్నారు. తనను మరోసారి గెలిపించినట్లయితే సమస్యలేనని నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లయా యాదవ్, జోనల్ ఇన్చార్జి ముచ్చు శ్రీనివాసరావు, కార్పొరేటర్లు బందారు ఆనందరావు, రాగాన రూపా దేవి, గదుల సత్యలత పాల్గొన్నారు.

జనసేనలో చేరిన వైసీపీ సర్పంచ్

విశాలాంధ్ర-పూసపాటిరేగ: నెలిమర్ల నియోజకవర్గంలో వలసల పరంపర కొన సాగుతూనే ఉంది. రోజుకు ఒక ఊరికి సంబంధించిన సర్పంచులు గాని నాయకులుగానే వైసీపీని వీడు వీడి జనసేనలోకి వెళ్లిపోతున్నారు. చల్లవాని తోటకు పంచాయతీకి సంబంధించిన మూడుసార్లు సర్పంచ్ గా గెలిచిన బలమైన వైసీపీ లీడర్, సర్పంచ్ పతివాడ వరలక్ష్మి బుధవారం ఉదయం లోకం మాధవి జనసేన జిల్లా నాయకుడు లోకం ప్రసాద్ ఆధ్వర్యంలో చల్లవని తోట గ్రామంలో అనుచరులతో కలిసి జనసేన తీర్థం పుచ్చుకున్నారు కుమిలి పిఎసిఎస్ చైర్మన్ పతివాడ శ్రీనివాస్ కూడా జనసేన తీర్థం పుచ్చుకున్నారు దీనితో ఏడుసార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిచిన పతివాడ నారాయణస్వామి ఫ్యామిలీ అంతా ఒకే తాటిపైకి రావడం జనసేన అభ్యర్థి గెలుపుకి శుభారంభ మని నియోజవర్గ ప్రజలనుకుంటున్నారు. ఈ గ్రామంలో రెండు ప్రధాన పార్టీలు టిడిపి, వైఎస్ఆర్సిపి టీడీపీ నుంచి పతివాడ నారాయణస్వామి నాయుడు కుటుంబం అయితే ప్రత్యర్ధులుగా వైఎస్ఆర్సిపి నుంచి పతివాడ శ్రీనివాస్ ఫ్యామిలీ పోటీ చేసేవారు. ఇంతవరకు ప్రత్యర్థులుగా ఉన్న సొంత సొంత కుటుంబాలు ఒకే అభ్యర్థి కోసం ఒక్కటి అవడంతో గ్రామంలో వైఎస్ఆర్సిపి కనుమరుగయింది. ఎన్నో ఏళ్ల నుండి వైసీపీ పార్టీకి తన సేవలో అందిస్తున్నా తనకి ఎటువంటి విలువ ఇవ్వకుండా ఒంటెత్తి పోకడితో నియోజకవర్గ ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడు వ్యవహార శైలి ఉందని.పంచాయతీ అభివృద్ధికి నోచుకోలేదని, యువతకి ఉద్యోగ అవకాశాలు లేక ఎదురుచూపులు చూస్తున్నారని, వైసీపీ సర్పంచ్ గా గెలిచిన ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేకపోతున్నానని సర్పంచ్ వాపోయారు. లోకం మాధవి మాట్లాడుతూ యువతకి బంగారు భవిష్యత్తును ఇచ్చేలా, ఈ ప్రాంత రైతులకు అండగా ఉండేలా తాను భరోసా గా ఉంటానని మాటిచ్చారు. కార్యక్రమంలో మండల జనసేన కార్యకర్తలు చల్లవనితోట ప్రజలు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : మాజీ మంత్రి కోండ్రు

విశాలాంధ్ర-వంగర : మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో బుధవారం నాడు వంగర మండలం శివ్వాం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఉదయాన మురళీ కృష్ణారావు తోపాటు, మరో 300 వైసీపీకుటుంబాలువారు తెలుగు దేశం పార్టీలో చేరగా, వీరికి పసుపు ఖండువావేసి పార్టీలోకి అహ్వానించారు.అంతే కాకుండా మండలంలోఓని అగ్రహారం గ్రామానికి చెందిన కాంబోతుల లక్ష్మణ రావు,ఆయన అనుచరులు 50 వైసీపీ కుటుంబాలు వారు స్టేజ్ మీదనేతెదేపాలో చేరారు,వీరిని సాదరంగా ఆహ్వానించి తెదేపా పార్టీ కండువాలు వేసారు. అనంతరం కోండ్రు మాట్లాడుతూ వైసీపీ నేతలు రాష్ట్రంలో ఉన్న వనరులను అడ్డగోలుగా దోచుకున్నారని విమర్శలు గుప్పించారు. చంద్రబాబునాయుడు 72 శాతం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తే, నేడు వైసీపీ ప్రభుత్వం అయిదేళ్ళు గడిచినా కనీసం 10 శాతం కూడా పూర్తి చెయ్యకలేక పోయారనీ ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. యువతరానికి పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలంటే అది ఒక్క తెదేపా తోనే సాధ్యం అని అన్నారు. అన్ని సామాజిక వర్గాలను ఈ ప్రభుత్వం మోసం చేసిందిని వైసీపీ పై మండిపడ్డారు.ఆర్థిక అసమానతలకు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వమే ప్రధాన కారణంగావిమర్శించారు.రాష్ట్రప్రభుత్వం ఆదాయం సమకూర్చుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. అంతేకాక ప్రజల ఆదాయ వనరులు పెంచడం చేతకాని జగన్ రెడ్డి కేవలం ఓట్లు దండుకునే విషయంలోను మాత్రమే రాజకీయం చేస్తున్నారన్నారు.ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారన్నారు.రాష్ట్రంలో యువతీ యువకులు ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయిన పరిస్థితికి ఈ వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు.తెలుగుదేశం పార్టీ హయాంలో 17 లక్షల కోట్ల రూపాయలు తెచ్చి జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకొని అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దూసుకుపోతుందన్న నమ్మకం ప్రపంచమంతా భరోసా కల్పించిం దన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చి ఐదేళ్లు పూర్తవుతున్నప్పటికీ,రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఇది అని చెప్పుకోలేని దుస్థితిలో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఉన్నారనిమండి పడ్డారు.బటన్ నొక్కడు పేరుతో హ దావుడి చేస్తూ ధరలు, పన్నుల బాదుడు, ఛార్జీల మోతతో పేదల గొంతునొక్కారన్నారు. ఇలాంటి జగన్ రెడ్డి ని రాష్ట్రం నుండి రానున్న ఎన్నికల్లో తరిమివేయాలని కోరారు. జగన్ రెడ్డిని ఇంటికి పంపిస్తే రాష్ట్రాభివృద్ధి సాకారమవుతుందన్నారు.ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలు, అనాలోచిత నిర్ణయాలు, నిరంకుశ చర్యలతో రాష్ట్రం తిరోగమనం బాటపట్టిందనిమండిపడ్డారు. పెట్టుబడులు ఆకర్షించడంలో దక్షిణాదిరాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ అట్టడుగు కి నెట్టవేయబడిందన్నారు.పారిశ్రామిక రంగంపూర్తిగా కుదేలైందని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.ఈ ఎన్నికల శంఖారావం లో తెలుగుదేశం పార్టీ కి అఖండమైన మెజారిటీని ఇచ్చి గెలిపించాలని కోండ్రుకోరారు.రాష్ట్రానికి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రప్రగతిసాధ్యమన్నారు. శివ్వాం గ్రామానికి చెందినవైసీపీ పార్టీకి చెందిన అంబళ్ళ శ్రీనివాసరావు, కర్రి తాతబాబు,ఉదయాన గోవిందరావు, శాసపుచిన్న,ఉదయాన సింహాచలం, డి.జనాయకులు కోటగిరి నారాయణ రావు,వి. గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.